
# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 5, మార్చి 2026


### కడంబ పాఠశాలను

## తనిఖీ చేసిన ఎంఈఓ



**కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 4, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం ఎంపీయుపిఎస్ కడంబ పాఠశాలను బుధవారం కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ జడ్పీహెచ్ఎస్ అరెగూడ కాంప్లెక్స్ హెచ్ఎం పర్ష చంద్ర శేఖర్ కలిసి సందర్శించారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు చూచనలు,సలహాలు చేశారు. ఎఫ్ ఎల్ఎన్ పరిశీలనలో భాగంగా మూడవ తరగతి ఎఫ్ఎల్ఎస్ గణిత పాఠాన్ని, లిప్ పరీక్షల్లో భాగంగా ఆరవ తరగతి తెలుగు పాఠ్యాంశాన్ని బోధించగా సంతృప్తి వ్యక్తం చేయడం చేశారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి లక్ష్మణ్, అరుణ్ కుమార్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలలో పారిశుధ్యం పకడ్బందీగా చేపట్టాలి

**ఆసిఫాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:**




పంచాయతీలలో పారిశుధ్యం పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యా దేవరాజన్ అన్నారు. బుధవారం హైదారాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు, త్రాగునీరు సరఫరాను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో గ్రామపంచాయతీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీలలో అత్యవసర పనులకు నిధులు ఖర్చు చేయాలని, గత పంచాయతీ పాలక వర్గంలో సర్పంచులు చేసిన పనుల పూర్తి రికార్డులు సమర్పించినట్లయితే వాటికి నిధులు కేటాయించాలని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నందున గ్రామపంచాయతీలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ లలో పారిశుధ్యం, విద్యుద్దీపాలు, త్రాగునీరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పంచాయతీలలో రహదారుల మరమ్మత్తులు, అంగన్వాడి కేంద్రాలలో మౌళిక వసతులు, వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరిప్రసాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా తీర్పు ను గౌరవించాలి బాల్క సుమన్

- పోలీసులు,అధికారులు విశాఖ ఇండస్ట్రీ ఉద్యోగుల్లా పనిచేస్తిన్నారు.
- ప్రజా ఉద్యమ కారులకు జైలు కొత్త కాదు, శిక్ష కాదు..
- క్యాతన్ పల్లి లో సీ.పి.ఐ బి.ఆర్.ఎస్ ల మైత్రి బలమైనది సీత రామయ్య



**మంచిర్యాల/క్యాతన్ పల్లి ,మార్చి 4, ప్రభాత వార్త:**

రాజకీయ కక్ష సాధింపు లో భాగంగా తప్పుడు కేసులు నమోదు చేయించి తన తో పాటు 25 మంది బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్త లను జైలు కు పంపి, వ్యక్తి గత ఇబ్బందులకు మంత్రి గురి చేస్తున్నాడని, అందుకు ఐ లవ్ యూ వివేక్.....అంటూ మంచిర్యాల జిల్లా లో డి.సి.పి స్థాయి అధికారి నుండి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ స్థాయి అధికారుల వరకు పోలీసులు, జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి నుండి మందమర్రి తహశీల్దార్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ప్రత్యేక ఎన్నికల అధికారి వరకు, అధికారులు అందరు విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగుల్లా లాగా పని చేస్తున్నారని బాల్క సుమన్ పలు ఆసక్తి కర వ్యాఖ్యలు చేస్తూ విమర్శించారు.బుధవారం ఆదిలాబాద్ జైలు నుండి విడుదల అయ్యాక మంచిర్యాల జిల్లా కేంద్రం లోఐ.బి చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, మంచిర్యాల మాజీ ఎం.ఎల్.ఏ దివాకర్ రావు తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. క్యాతన్ పల్లి నివాసం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.మున్సిపాలిటీలో ఎన్నికల్లో క్యాతన్ పల్లి లో బి.ఆర్.ఎస్, సీ.పి.ఐ పార్టీలకు 14 సీట్లు గెలుపొంది,సింగిల్ లార్జెస్ట్ మెజారిటీసాధించిప్పటికీ మంత్రి వివేక్ అధికార బలం తో ప్రజా తీర్పు ను హాస్య స్పదం చేస్తున్నాడని మండి పడ్డారు. 7సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ తమ కౌన్సిలర్ లను ప్రలోభాలకు మిగతా 2లో

### జైలు నుండి మాజీ ఎమ్మెల్యే

## బాల్క సుమన్ విడుదల



**ఉట్నూర్, మార్చి 4,ప్రభాతవార్త :**

ఖానాపూర్ యోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని బిఆర్ఎస్వి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే సుమన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి పదిహేను రోజుల పాటు రిమాండ్ చేసి జైలులో ఉంచడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సుమన్ కి జైలు జీవితం కొత్త కాదని, విద్యార్థి దశలోనే ఎన్నోసార్లు జైలుకెళ్లి తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో పోరాటానికి ఊపిరి పోశారని గుర్తుచేశారు.ఇలాంటి కేసులు ఎన్ని పెట్టినా, కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ధరణి రాజేష్ స్పష్టం చేశారు.

# ప్రజా తీర్పును గౌరవించాలి ..... బాల్క సుమన్

## మొదటిపేజి తరువాయి

గురి చేసే విఫల యత్నం చేసిందన్నారు. బి.ఆర్.ఎస్ సీ.పి.ఐ కౌన్సిలర్ లు ప్రజా తీర్పు కు కట్టు బడి ఉన్నారని, వారి లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి నిండి ఉందని, మంత్రి ఎన్ని బెదిరింపు చర్యల కు పాల్పడిన ఇసుమాంతైనా ధైర్యం కోల్పోలేదని అన్నారు. తెలంగాణ ప్రజానీకం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఆసక్తి గా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని చైర్మన్ ఎన్నిక ప్రజా స్వామ్య బద్ధంగా నిర్వహించాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి వివేక్ లు క్యాతన్ పల్లి ప్రజా తీర్పు ను గౌరవించి, శిరస వహించాలని డిమాండ్ చేశారు.ప్రజా ఉద్యమకారులకు జైళ్లు కొత్త కాదు, శిక్ష కాదు అని ఏ.ఐ.టి.యూ.సి అధ్యక్షుడు వాసి రెడ్డి సీతారామయ్య అన్నారు. జైలు నుండి విడుదల అయిన బాల్క సుమన్ ను , సి.పి. ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేనా శంకర్, సీ.పి. ఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లతో కలసి విప్లవ అభినందనలు తెలియజేశారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ క్యాతన్ పల్లి ప్రజలు ఎప్పుడు ఏ ఉద్యమం వచ్చిన పాల్గొని విజయవంతం చేస్తారాని, బి.ఆర్.ఎస్ తో సీ.పి.ఐ పార్టీ ఎన్నికల సమయం లో పొత్తు పెట్టుకుంటే ప్రజలు ఆదరించి, ఓట్లు వేసి పట్టం కటారని అన్నారు. పట్టాభిశేఖ సమయం లో రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వివేక్ రూపం లో అడ్డు తగులుతూ, బి.ఆర్.ఎస్ పార్టీ,సీ.పి. ఐ పార్టీ లు కుర్చీ కాడ కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు.సీ.పి.ఐ పార్టీబి.ఆర్.ఎస్ పార్టీ ల మైత్రి బలమైనదని, భవిష్యత్ కాలం లో కొనసాగితుందని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం చైర్మన్ పదవి బి.ఆర్.ఎస్ పార్టీ కి, వైస్ చైర్మన్ సీ.పి.ఐ పార్టీ కి, నాలుగు కో ఆప్షన్ లలో మూడు బి.ఆర్.ఎస్ పార్టీ కి, ఒకటి సీ.పి.ఐ పార్టీ కి అని స్పష్టం చేశారు. ప్రజా స్వామ్యం పై ఏ మాత్రం గౌరవం ఉన్న, క్యాతన్ పల్లి ప్రజల తీర్పు ను అందరు స్వాగతించి, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.



సేంద్రీయ వ్యవసాయంపై రైతులు

# అవగాహన కల్గి ఉండాలి

**కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 4, ప్రభాతవార్త :**

సేంద్రీయ ఎరువులు వాడి వ్యవసాయంలో అధిక దిగుబడి సాధించవచ్చని ఏడీఏ మనోహర్ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ మండల మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ కార్యాలయం లో రైతులకి సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీ మనోహర్ హాజరై రైతు సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో వివరించారు. కాగజ్‌నగర్ లో కోసినీ గ్రామాన్ని ఎంపిక చేసి 125 మంది రైతులతో సేంద్రియ ఎరువు, జీవామృతం, వర్మీ కంపోస్టు, ఘనామృతం ఎలా తయారు చేయాలో నేర్పించడం జరుగుతుందన్నారు. రైతు ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడి భూమి సారాన్ని పెంచాలని అన్నారు. ప్రతి రైతు తమ భూమికి సంబంధించిన మట్టి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. రైతు సోదరులు నానో ఎరువులు వాడాలని , ప్రభుత్వం అందించే ప్రతి సబ్సిడీ పథకాలు పొంది మంచి ఫలితాలు పొందాలని అన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఆర్గానిక్ పంటలను సాగు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేస్తున్నాయని అన్నారు. సాగు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ వారినీ సంప్రదించాలని అన్నారు. కోసినీ గ్రామంలో సేంద్రియ వ్యవస్నాయ చేస్తున్న కొంత మంది రైతుల అభిప్రాయాలు రైతులకి వివరించారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవస్నాయ చేస్తేనే భూమి ఆరోగ్యంగా ఉండి పోషక విలువలను సమకూర్చుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీనివాస్, దుర్గాభవాని, సృజన, సీఆర్‌పి లు, రైతు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపల్లిలో ఘనంగా

# పాఠశాలవార్షికోత్సవం - వీడ్కోలు సమావేశం

**కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 4, ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపల్లిలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకం మధూకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి జాడి దేవాజీ, పరీక్షల సహాయ కమిషనర్ జనార్ధన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, పాక శ్రీలత, ఆత్రం ప్రమీల, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌తో పాటు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సత్యం, గ్రామ సర్పంచ్ లెండుగురే సత్తయ్య కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ముందుగా సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో వంద శాతం హాజరు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ ఉపాధ్యాయురాలు తేలు శ్రీలత రచించిన నీలవేణి శతకం" పుస్తకాన్ని అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. మోటివేషన్ స్పీకర్ ధర్మపురి వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానిని సాధించేందుకు కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు విలువలు, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్తు పరీక్షల్లో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

# అడవుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**లింగాపూర్, మార్చి 4, ప్రభాతవార్త:**



ప్రకృతి సంపదైన అడవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని లింగాపూర్ గ్రామ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ స్పష్టం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అడవుల పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవులు మనకు ప్రాణవాయువు అందించడమే కాకుండా, సమృద్ధిగా వర్షాలు కురవడానికి, భూగర్భ జలాల నిల్వకు, వాతావరణ సమతౌల్యానికి, జీవవైవిధ్య పరిరక్షణకు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అడవులు తగ్గిపోతే ప్రకృతి వైపరీత్యాలు పెరిగి, భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రతి గ్రామస్థుడు కనీసం ఒక మొక్క నాటి, దాన్ని సంరక్షి ంచి పెద్ద చెట్టుగా పెంచాలని పిలుపునిచ్చారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో చెట్ల నరికివేతను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని, పాఠశాల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించాల్సి న అవసరం ఉందన్నారు. మహిళా సంఘాలు, రైతులు, గ్రామ పెద్దలు కలిసి అడవుల సంరక్షణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, కళాజాత బృందం ,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, రైతులు మరియు పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటారు.

# 108 వాహనంలో గర్భిణీ ప్రసవం తల్లి, బిడ్డ క్షేమం...

**తాండూర్, మార్చి 4, ప్రభాతవార్త :**

మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మాడే శాంత అనే గర్భిణీబుధంం 108 వాహనంలో ప్రసవం జరిగింది. శాంతకుపురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆశ కార్యకర్త తెలుపగా, ఆమె 108కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది గర్భిణిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వాహనంలో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికమయ్యాయి. వాహనాని రోడ్డు పక్కన నిలిపిన కొద్దిసేపటికి శాంతకు సుఖ ప్రసవం జరిగింది. ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 వాహనం ఈఎంటి



# దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు....

**ఆసిఫాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:**

దివ్యాంగులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అద్వర్యంలో దివ్యాంగుల హక్కుల కమిటి సభ్యులతో నిర్వహించిన సమిక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. చేయూత పించన్ల పంపిణి కేంద్రాలు, సదరం శిభిరాల వద్ద దివ్యాంగులకు మోలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం పథకాలలో అర్హులుగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. దివ్యాంగుల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండలంలో దివ్యాంగుల సమస్యలపై అధికారులతో సమావేశాలు నిర్వహించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి బాస్కర్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, విద్యా, వైద్యా,సంక్షేమ శాఖల అధికారులు దివ్యాంగుల హక్కుల సమితి సభ్యులు,ఇస్లాంబిన్ అహ్మద్, గాలెం వెంకటేశ్, యిప్ప రవి శంకర్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు



# రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

**తాండూర్, మార్చి 4, ప్రభాతవార్త :**

మండలంలోని రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని బెల్లంపల్లి ఉద్యానవన శాఖ అధికారి అర్చన అన్నారు. మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో కూరగాయలు సాగు చేస్తున్న రైతుల పంట లను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయలు సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం ఎకరానికి రూ.9600లు అందిస్తుందన్నారు.తీగ జాతి కూరగాయలు, ఇతర కూరగాయలు సాగు చేసే రైతులు పట్టా పాస్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్సులు, పాస్ పోర్టు సైజ్ ఫోటో అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం బెల్లంపల్లి ఉద్యాన అధికారిని సంప్రదించాలని సూచించారు.

## ప్రతిభావంతులైన అక్కాచెల్లెళ్లకు సన్మానం

జన్నారం, మార్చి 4, ప్రభాతవార్త

తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ ఇటీవల జరిగిన సెలెక్షన్‌లో మిలటరీలో ఉద్యోగం సాధించిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు బొమ్మిడి శ్రావ్య, ప్రవళికలను వారి తల్లిదండ్రుల సమక్షంలో హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన గాంధీనగర్ వాసి బొమ్మిడి రాజేందర్‌కు ఇద్దరు కుమార్తెలు. బుధవారం నాడు వారి కుటుంబం హరిత రిసార్ట్‌ను సందర్శించారు. ఇద్దరు అక్కాచెల్లెళ్ల ప్రతిభను గుర్తించిన రిసార్ట్ మేనేజర్ వీరేందర్ వారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు, రిసార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## జన్నారంలో సంప్రదాయ రంగులతో ఘనంగా హోలీ సంబరాలు

జన్నారం, మార్చి 4, ప్రభాతవార్త



జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో అలాగే మండల కేంద్రంలో సంప్రదాయ రంగులతో హోలీని ఘనంగా జరుపుకున్నారు. గడిచిన కాలంలో విచ్చలవిడిగా రసాయన రంగులతో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకునేవారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని రసాయన రంగులతో చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తలెత్తుతున్నాయి అన్న వార్తల వల్ల నిన్న జరిగిన హోలీ సంబరాల్లో సంప్రదాయ రంగులతో అలాగే సంప్రదాయబద్ధంగా హోలీ పండుగను ఘనంగా చేసుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చిన్న పిల్లల నుంచి పెద్ద వయసు ఉన్న వారందరూ కలిసి మెలిసి ఎటువంటి తారతమ్యం లేకుండా ఆనందంగా, ఉల్లాసంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, వాటర్ గన్‌లతో రంగులు చిల్లించుకుంటూ ప్రకృతి ఈర్ష్య పడేలా డిజె సౌండ్ సిస్టంలో పాటలకు స్టెప్పులు వేస్తూ పరవశం చెందుతూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీల కతీతంగా సొంత సోదరుల్ల కలిసిపోయి కలకాలం గుర్తుండిపోయేలా హోలీ సంబరాలు జరుపుకున్నారు. మొత్తానికి హోలీ పండుగ ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా స్నేహభావంతో జరగడంతో అందరూ సంతోషించారు.

## బర్డ్స్ వాచ్ కార్యక్రమంలో పాల్గొన్న తపాలపూర్ విద్యార్థులు

జన్నారం, మార్చి 4, ప్రభాతవార్త



జన్నారం మండలం తపాలపూర్ గ్రామానికి చెందిన జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బర్డ్స్ వాచింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు అటవీ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో సుష్మా రావు విద్యార్థులకు అడవిలో చాలా రకాల జాతుల పక్షులు ఉంటాయని, వాటి ఆవాసాలు, ఆహారపు అలవాట్లు, వలసల గురించి వివరించారు. పక్షులను గుర్తించడానికి బైనాక్యులర్స్ అందించి పక్షులను చూపించారు.విద్యార్థులు అన్ని విషయాలను క్షుణ్ణంగా విని నోట్ చేసుకున్నారు. అలాగే జంతువులు గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పక్షులు, జంతువుల వల్ల అడవులకు కలిగే లాభాలు వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో తపాలాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి, ఎఫ్ఎస్‌వో నదీమ, శంకర్, ఉపాధ్యాయ బృందం చంద్రిక, తుంగూరి గోపాల్, రామారావు, శ్రీనివాస్, అటవీ శాఖ సిబ్బంది క్రిష్ణమూర్తి, బీట్ ఆఫీసర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సేవలందించడంలో లైన్‌మెన్‌ల పాత్ర గొప్పది

- లైన్‌మెన్‌ల సన్మాన కార్యక్రమంలో విద్యుత్ ఏఈ. కేశెట్టి శ్రీనివాస్ వాక్య
- కొమ్మెర విద్యుత్ ఉప కేంద్రంలో ఘనంగా లైన్‌మెన్ దివస్ కార్యక్రమం

చెన్నూరు, మార్చి 4, ప్రభాతవార్త

గృహ అవసరాలు, వ్యవసాయం, వీధి దీపాలు తదితర వాటికి నిరంతరం విద్యుత్ అందించడంలో లైన్మెన్ పాత్ర మరువలేనిదని కొమ్మెర విద్యుత్ ఏఈ కేశెట్టి శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కొమ్మెర విద్యుత్ ఉపకేంద్రంలో బుధవారం రోజున లైన్‌మెన్ దివస్ కార్యక్రమాన్ని విద్యుత్ సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ కేశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో వారి పాత్ర మాటల్లో చెప్పలేనిదని పొగిడారు. ప్రతికూల సమయాల్లో కూడా, ప్రజల అవసరాల నిమిత్తం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారని కొనియాడారు. విద్యుత్ శాఖ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం లైన్‌మెన్‌లను



శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ శంకర్, లైన్ ఇన్‌స్పెక్టర్‌లు రమేష్ రెడ్డి, రాజమల్లు, కుమార్, తిరుపతయ్య, రవీందర్ అసిస్టెంట్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్ మడే శ్రీనివాస్

వేమనపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

దస్నాపూర్ గ్రామ పంచాయతీలోని పరిధిలోని కొత్తపల్లిలో ఎంపీపీఎస్ పాఠశాలలో గత కొన్ని రోజులుగా నీటి వసతి లేక విద్యార్థులకు ఇబ్బంది పడడంతో స్థానిక సర్పంచ్ మడే శ్రీనివాస్ ఇట్టి సమస్యను పరిష్కరించుటకై కొత్త మోటార్ పైపులైన్ తీసుకొచ్చి ఫిట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, ఉప సర్పంచ్ కమ్మగొని శంకరమ్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## లైన్‌మన్‌కు ప్రశంస పత్రం

మంచిర్యాల, మార్చి 4, ప్రభాతవార్త

లైన్‌మన్ దివస్ సందర్భంగా టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో అబ్దుల్ హనీఫ్, ఎల్ఎమ్‌కి ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు. విద్యుత్ సరఫరాను నాణ్యతతో, నిరంతరాయంగా కొనసాగించడంలో ఆయన చూపిన కృషిని సంస్థ ప్రశంసించింది. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడం, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం, సంస్థ ప్రతిష్ఠను కాపాడడం వంటి అంశాల్లో ఆయన సేవలు ఆదర్శప్రాయమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సెక్షన్ ఆఫీసర్, మంచిర్యాల రూరల్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. విద్యుత్ శాఖలో అంకితభావంతో పనిచేస్తున్న లైన్‌మన్‌లకు ఇది ప్రోత్సాహకరమైన ఘట్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, సహోద్యోగులు అబ్దుల్ హనీఫ్‌కి అభినందనలు తెలియజేశారు.



## పుష్కరాలకు 10 ఎకరాల స్థలం

### తహసీల్దార్ ఏ. దిలీప్ కుమార్

లక్షెట్టిపేట, మార్చి 4, ప్రభాతవార్త

లక్షెటిపేటలో వచ్చే ఏడాది నిర్వహించనున్న పుష్కరాలకు గోదావరి పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ కోసం పదెకరాల స్థలాన్ని రెవెన్యూ తరఫున ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్, మున్సిపల్ కమిషనర్ విజయకుమార్‌చే గోదావరి వద్ద పుష్కర ఘాట్, గంగా దేవి టెంపుల్‌తో పాటు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పుష్కరాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి పార్కింగ్ ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. పార్కింగ్ కోసం కేటాయిస్తున్న స్థలం గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ భూమిని పార్కింగ్ కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు.



## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎంపీడీవో కుమారస్వామి

వేమనపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని నీల్వాయి రైతు వేదికలో బుధవారం మొదటి విడత 8 గ్రామాలకు సంబంధించి ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి సంబంధించి పలు అంశాలను వివరించారు. చాలామంది ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు నూతనంగా ఎన్నికయ్యారని గ్రామ పరిపాలన విధానాలపై పూర్తి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం, శానిటేషన్, తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి.వెంకటేష్, శిక్షణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలో పదో తరగతి అత్యంత కీలకం

### తిర్యాని ఎంఈఓ అంజయ్య

**తిర్యాని,మార్చి 4 , ప్రభాతవార్త:**



విద్యార్థి దశలో అత్యంత కీలకమైంది 10వ తరగతి అని తిర్యాని మండల విద్యాధికారి కే అంజయ్య పేర్కొన్నారు. స్థానిక జెడ్పి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడకుండా ఆత్మవిశ్వాసంతో మంచిగా చదువుకొని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించాలని ఆయన కోరారు.ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పరీక్షలు వ్రాసే విధానంలో పాటించాల్సిన మేలుకువలను విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

**తిర్యాని,మార్చి 4 , ప్రభాతవార్త:**

మండలంలోని తలండి గ్రామము లో కోదండరామాలయ లో శ్రీ సీత రామాంజనేయ సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తాండూర్ మండలం ఆచలాపూర్ వేద పండితులు గట్టు గణపతి శర్మ్మేదపండితుడు గట్టు సీతారాం శర్మ ఆధ్వర్యంలో రుత్వికులతో గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, రుత్విక్ వరుణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు చేప ట్టారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ లక్ష్మి గణపతి, నవగ్రహ, వాస్తు హోమాలు, జలాధి వాసం నిర్వహించారు. ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం కోదండరాముని, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ జరుగు తుందన్నారు. అనంతరం మహా ఆన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌ను కలిసిన పత్తిరెడ్డి

**సారంగాపూర్, మార్చి 04, ప్రభాతవార్త:**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఛాంబర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్‌ను తాజా మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్‌ను కలిసిన వారిలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరీష్ కుమార్, జీవన్ గౌడ్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ తదితరులు ఉన్నారు.

### కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**నిర్మల్, మార్చి 04, ప్రభాతవార్త:**

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# చెన్నూర్ హైస్కూల్ గ్రౌండ్లో అగ్నిప్రమాదం

● ప్లాస్టిక్ పైపులకు నిప్పంటుకొని 400 పైపులు దగ్ధం

● 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేసిన అధికారులు

**చెన్నూరు, మార్చి 4, ప్రభాతవార్త:**



చెన్నూరు హైస్కూల్ గ్రౌండ్ లో మంచినీటి ట్యాంక్ కోసం తీసుకు వచ్చిన ప్లాస్టిక్ పైపులకు నిప్పంటుకోని సుమారు 400 పైపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్లో నిల్వ ఉంచిన మంచినీటి పైపులకు ఒక్కసారిగా నిప్పంటుకోవడంతో మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, పట్టణ సీఐబన్సీలాల్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకునీ, ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పైపులకు నిప్పు అంటుకొని భారీ మంటలు,దట్టమైన పొగలు రావడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు 400 పైపులు దగ్ధమైనట్లు, సుమారుగా 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

### శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**బజార్‌హత్నూర్, మార్చి 04, ప్రభాతవార్త:**



బజార్‌హత్నూర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఘనంగా ప్రారంభించారు. గత ఫిబ్రవరి 4వ తేదీన హైదరాబాద్‌లోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాఠశాలకు విరాళంగా అందజేసిన కంప్యూటర్లతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధానాచార్యులు వోర్ని వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇచ్చోడ ఎస్‌బీఐ మేనేజర్ నాగభూషణం, బజార్‌హత్నూర్ టీజీబీ మేనేజర్ మహేష్ హాజరై, రిబ్బన్ కట్ చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు రావాలంటే ఇలాంటి ఆధునిక సదుపాయాలు ఎంతో అవసరమని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నాగ్‌నాథ్, సమితి అధ్యక్షులు చట్ల ఉత్తమ్, ఉపాధ్యక్షులు కొత్త శంకర్, కార్యదర్శి రాజన్న, జడ్‌పీఎస్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు జె భూమన్న, ఉపాధ్యాయులు రమేష్, ఆచార్య బృందం, విద్యార్థులు

### గ్రామ పరిశుభ్రత ప్రజల ఆరోగ్యానికి రక్ష

**ఇచ్చోడ, మార్చి 04, ప్రభాతవార్త:**



ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ కొడప జల్లై జాకు నడుం బిగించారు. “నా ఊరు పరిశుభ్రత ఆరోగ్య రక్ష“ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం నుండే ఆయన స్వయంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచారు. మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నిలిచిపోయిన నీటిని సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, కావున ప్రజలు చెత్తను మురికి కాలువలలో వేయకుండా గ్రామపంచాయతీ చెత్త బండ్లలోనే వేయాలని కోరారు. ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యమని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మద్యం దుకాణాల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోవడం సిబ్బందికి సవాలుగా మారిందని, నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల వరకు మద్యం షాపులు తెరవకూడదని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

### పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి: సీఐటీయూ డిమాండ్

**దాస్తురాబాద్, మార్చి 04, ప్రభాతవార్త:**



దాస్తురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన 1000 రూపాయల వేతనంతో పాటు, నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, కోడిగుడ్ల బిల్లులు, మెస్ ఛార్జీలు, గత ప్రభుత్వం ప్రారంభించిన అల్పాహారం బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థుల మెస్, కోడిగుడ్ల బిల్లులు ఇప్పటికీ ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్నాయని, రాగిజావ పంపిణీకి అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. బిల్లులు, వేతనాల చెల్లింపులో జిల్లా విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. నెలల తరబడి వేతనాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 10,000 రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు అమృత, కార్యదర్శి మమత, సతవ్వ రాజలక్ష్మి, శాంత,దేవక్క తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల ఉన్నతీకరణ కోసం విన్నపం

**దస్తురాబాద్, మార్చి 04, ప్రభాతవార్త:**

రేవోజిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఉన్నతీకరణ, మౌలిక సదుపాయాల కల్పన కోరుతూ రేవోజిపేట సర్పంచ్ కోలా మహేష్, గ్రామస్తులు నిర్మల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (జడ్పీ సీఈఓ)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ సర్పంచ్, గ్రామ పెద్దలు సీఈఓ ఘనంగా సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లోక శరత్ రెడ్డి, గోపి, విజయ్, ఉపాధ్యాయులు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.